# దేవుడు తన స్వంత నీతి పట్ల నమ్మతగినవాడు.

రోమా 3:3.

**లేఖనము :** రోమా 3:21-4:8

**దేవుని న్యాయవిధి :** పాపము చేసే ప్రజలు తప్పక మరణించాలి. 1:32.

“అబ్రాహాము దేవుని నమ్మెను, అది అతనికి నీతిగా ఎంచబడెను.” 4:3, 22. అయిననూ, అబ్రాహాము అబద్ధమాడెను. సాధ్యమగు మరణాన్ని అతడు తప్పించు కోవడానికి ఒకసారి కంటే ఎక్కువ సార్లు శారాను అబద్ధమాడమని అబ్రాహాము అడిగాడు. ఆది. 12:14-20; 20:1-13 చూడుము.

పాపమునకు ప్రాయశ్చితము నొందినవాడు ధన్యుడనే దానిని గూర్చి రాజైన దావీదు ఒక కీర్తనను వ్రాశాడు - అంటే ఒక వ్యక్తి యొక్క పాపములు ఆ వ్యక్తికి వ్యతిరేకంగా లెక్కించబడలేదని అర్థం (రోమా 4:7, 8; కీర్తన 32:1,2). దావీదు ఇశ్రాయేలుకు రాజుగా పరిపాలిస్తున్న సమయంలో తన క్రింది ఉద్యోగులలో ఒక వ్యక్తిని చంపబడు స్థానంలో ఉంచాలని ఆదేశించాడు. దావీదు ఆ మనుష్యుని భార్య గర్భము దాల్చునట్లు కారణమయ్యాడు గనుక అతడు దీనిని చేసాడు. 2 సమూ. 11:1-21 చూడుము.

క్రియల మూలమైన నీతికి విరుద్ధముగా “విశ్వాసము ద్వారా నీతిమంతులుగా తీర్చబడుట” అనే సిద్ధాంతాన్ని హెచ్చించడానికి అపొస్తలుడైన పౌలు ఈ ఇరువురి పాపుల సాక్ష్యాలను పేర్కొన్నాడు. 3:27-4:8 చూడుము. దేవుడు తనకు తానుగా అబ్రాహాము మరియు దావీదుల పాపములను దాటిపోయెను, ఎందుకంటే వారు ఆయన యందు మరియు ఆయన నిబంధనలయందు విశ్వాసాన్ని కలిగియుండిరి. **విశ్వాసము ద్వారా నీతిమంతులుగా తీర్చబడు** తన కృపా సిద్ధాంతాన్ని ఆధారం చేసుకొని దేవుడు దీనిని చేసాడు (ఆది. 15:6).

ఆదాము హవ్వలు నిబంధనను అతిక్రమించిన నాట నుండి దేవుడు ప్రజల పాపములను దాటిపోవుచున్నాడు. ఇది మానవుని జీవితములోనికి పాపము ప్రవేశించు నట్లు కారణమయ్యెను (రోమా 5:12-14; హెబ్రీ. 11:4, 7,13). నిజమే, దేవుని ఆజ్ఞలను బట్టి పాపపరిహారార్థబలులు అర్పించబడ్డాయి (హెబ్రీ. 10:1-3). అయిననూ, ఇది దేవుని పట్ల మరియు ఇతరుల పట్ల వారు చేసిన పాపముల నిమిత్తము దేవుడ్ని శాంతపరచలేదు (హెబ్రీ. 10:8-14).

“ఇట్లుండగా ధర్మశాస్త్రమునకు వేరుగా దేవుని నీతి బయలుపడుచున్నది; దానికి ధర్మశాస్త్రమును ప్రవక్తలును సాక్ష్యమిచ్చుచున్నారు.” 3:21. పైన చెప్పబడిన విషయాలను మనస్సులో ఉంచుకొని ఈ వాక్యాన్ని పౌలు చెప్పినప్పుడు అతని భావమేమై యున్నదో మనం గ్రహించగలము. పౌలు కొనసాగించాడు, “అది యేసుక్రీస్తు నందలి విశ్వాసమూలమైనదై, నమ్మువారందరికి కలుగు దేవుని నీతియైయున్నది.” 3:22. హేబెలు మరియు నోవహు ఆనందించినది ఈ సిద్ధాంతమే; అయిననూ, ఒక పాపి మనస్సాక్షి నుండి అపరాధమును తొలగించడానికి పాపపరిహారార్థబలి సరిపోదు (హెబ్రీ. 9:9; 10:12). రోమా 3:21-26లో పౌలు మన కొరకు సిద్ధాంతాన్ని తెలియ చేసాడు. ఈ వాక్యంలోనున్న చర్యను గమనించుము.




ఈ కృపా సిద్ధాంతము కేవలం క్రైస్తవుల కొరకు మాత్రమే పని చేస్తుంది. దేవుడు నీతిమంతులుగా చేయువాడు మరియు మనం నీతిమంతులుగా తీర్చబడ్డాడు (3:26; 5:18). దేవునితో ఒక క్రైస్తవుడు సమాధానపడే స్థితిని నిర్వహించు విశ్వాసము ద్వారా నీతిమంతులుగా తీర్చు పరిస్థితి ఉన్న చోట ఒక తప్పిపోయిన పాపిని క్రీస్తులోనికి బదిలీ చేయుటకై క్రొత్తజన్మ సిద్ధాంతము పనిచేస్తుంది (5:11; 11:15; 1 యోహాను 1:7). మన నవీన స్వభావ సృష్టి నిమిత్తం మనం పని చేయుచుండగా పరిశుద్ధాత్మతో గల మన సహవాసంలో, మనం ఆనందించే సమాధానమును బట్టి ఇది ఒక అద్భుతమైన ఆశీర్వాదము (రోమా 5:1; 2 కొరింథీ. 13:14; గలతీ. 6:15).

అయిననూ, మన లేఖనభాగంలో పౌలు చెప్పే విషయమేమిటంటే, దేవుడు "నీతిమంతులుగా తీర్చువాడై" యుండునట్లు తన కుమారుడ్ని బలిగా అర్పించన వసరమై వచ్చెను (అపొ. కార్య. 3:18; రోమా 3:26). **దేవుడు తన స్వంత నీతి పట్ల నమ్మదగినవాడు** అంటే ఇదే. తాను సిలువ వేయబడటమనేది యేసు చిత్తము కాదు (యోహాను 12:27). అది దేవుని చిత్తము (అపొ. కార్య. 4:27, 28). యేసు తన స్వంత చిత్తాన్ని కాదు, కాని దేవుని చిత్తాన్ని జరిగించడానికి వచ్చాడు (యోహాను 8:28, 29). "పూర్వము చేయబడిన పాపములను దేవుడు తన ఓరిమి వలన ఉపేక్షించినందున, ఆయన తన నీతిని కనుపరచవలెనని క్రీస్తు యేసు రక్తము నందలి విశ్వాసము ద్వారా ఆయనను కరుణాధారముగా బయలుపరచెను. దేవుడిప్పటి కాలమందు తన నీతిని కనబరచు నిమిత్తము, తాను నీతిమంతుడును యేసునందు విశ్వాసము గల వానిని నీతిమంతునిగా తీర్చువాడునై యుండుటకు ఆయన ఆలాగు చేసెను." రోమా 3:25.